## 28న ఆలయం మూసివేత

బాసర, అక్టోబరు 25 : నిర్మల్ జిల్లా బాసర సరస్వతీ అమ్మవారి ఆలయం ఈ నెల 28వ తేదీన మూసివేయనున్నట్లు ఆలయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం రోజు చంద్ర గ్రహణం సంభవించనుండగా మధ్యాహ్నం మహా నివేదన, హారతి అనంతరం అమ్మవారి ఆలయంతో పాటు అన్ని ఉపాలయములు ద్వారా బంధనం చేయడం జరుగుతుందన్నారు. తదుపరి ఆదివారం రోజున ఉదయం 4 గంటలకు అన్ని ఆలయముల ద్వారములు తీసి మహాసంప్రోక్షణ, అమ్మవార్లకు సుప్రభాతం, అభిషేకం అన్ని ఆర్జిత సేవలు ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు దుస్తులు అందజేత

ఖానాపూర్ రూరల్, అక్టోబర్ 25 : నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం మస్కాపూర్ గ్రామంలో పట్టణానికి చెందిన కృష్ణంరాజు మున్సిపల్ కార్మికులకు దసరా, బతుకమ్మ పండుగ సందర్భంగా దుస్తులు అందజేశారు. ఖానాపూర్‌లో మున్సిపల్‌లో విధులు నిర్వహిస్తున్న 25 మందికి పైగా కార్మికులకు దుస్తులు అందజేసి అండగా నిలిచారు. ప్రతి రోజూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలకు సేవలందిస్తున్నా రని అన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, అడెపు రవి, బాలాజీ, బల్గం రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మోసం చేసింది

- మహిళ అని చూడకుండా పక్కకు నెట్టేసింది.
- పెంబి జడ్పీటీసీ భూక్యా జానుబాయి ఆవేదన


మాట్లాడుతున్న పెంబి జడ్పీటీసీ భూక్యా జానుబాయి

ఖానాపూర్ రూరల్, అక్టోబర్ 25 : బీజేపీకి ఎనలేని సేవలను అందించిన తనను పార్టీ మోసం చేసిందని పెంబి జడ్పీటీసీ భూక్యా జానుబాయి ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లోని ప్రెస్ భవన్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పెంబి ఇండిపెండెంట్ జడ్పీటీసీగా గెలుపొంది బీజేపీ కండువాను కప్పుకున్న నాకు పార్టీ మోసం చేసిందన్నారు. ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్ రేసులో ఉన్న కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రైబల్ మహిళ అని చూడకుండా పార్టీ మోసం చేసిందని కంటతడి పెట్టుకున్నారు. రాష్ట్రంలో కూడా ట్రైబల్ సీటులో మహిళలకు అవకాశం ఇవ్వలేదని పార్టీని నిలదీసి అడిగారు. గతంలో ఖానాపూర్ నియోజక వర్గానికి ఎలాంటి అభివృద్ధి చేయని వారికి ఎందుకు టికెట్‌ను కేటాయించారని అధిష్టానాన్ని ప్రశ్నించారు. అభివృద్ధి చేయకపోవడంతోనే రెండు సార్లు ప్రజలు ఓడించారని అన్నారు. ఇంత మోసం చేసిన బీజేపీకి ప్రజలు తప్పకుండా బుద్ధి చెబుతారని తెలిపారు. పార్టీ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ఎప్పుడు పని చేయలేదని, ప్రతి గ్రామంలో తిరిగి ప్రజలు సమస్యలు తెలుసుకొని పరిష్కారం చేశానన్నారు. కొద్ది రోజుల్లో పార్టీలో ఉండేది లేనిది ప్రకటిస్తానని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు భూక్యా రమేశ్, అపావత్ రాజేందర్, గోపాల్ రెడి, రామకృష్ణ, రాచర్ల శ్రీనివాస్, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిండుకుండలా జలాశయాలు

- చివరి ఆయకట్టు వరకు సాగు నీరు
- ఆనందోత్సవంలో రైతులు


నిండుకుండలా లక్ష్మీపూర్ రిజర్వాయర్


నిండుకుండలా సాత్నాల ప్రాజెక్టు

జైనథ్, అక్టోబర్ 25 : ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం సాత్నాల ప్రాజెక్టుతో పాటు లక్ష్మీపూర్ రిజర్వాయర్లు నిండు కుండలా కళకళలాడుతున్నాయి. ఈ సంవత్సరం వర్షాలు బాగానే కురవడంతో ప్రాజెక్టులోకి భారీగా వరద వచ్చి చేరింది. సాత్నాల కుడి కాలువ కింద లక్ష్మీపూర్ వద్ద నిర్మించిన బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు సైతం వరద వచ్చి చేరింది. దీంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### సాగు చేస్తున్న పంటలు

ఈ సంవత్సరం మండల రైతులు 34 వేల ఎకరాల పత్తి, 25 వేల ఎకరాల సోయా, 6 వేల ఎకరాల కంది, 2 వేల ఎకరాల జొన్న పంటను సాగు చేస్తున్నారు. ఈ యేడు ఎలాగైన రెండో పంట సాగుకు రిజర్వాయర్‌లో పుష్కలంగా సాగునీరు నిండి ఉండడాన్ని చూసి చివరి ఆయకట్టు వరకు రైతాంగానికి సాగు నీరు అందుతుందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### రెండు పంటలు పండిస్తా



నేను ఐదెకరాల్లో పత్తి పంట వేశా. మరో రెండెకరాల్లో సోయా పంట వేశా. ఆరు సంవత్సరాల నుంచి రెండు పంటలు పండిస్తున్న సాత్నాల కాలువ కింద లక్ష్మీపూర్ రిజర్వాయర్ కుడి కాలువ నుంచి సాగు నీరందుతుంది. సోయా పంట తీయగానే అందులో శనగ పంట వేస్తా. దీంతో దిగుబడి వచ్చి ఆదాయం పెరుగుతుంది.

**- రామన్న, రైతు, కాప్రి**

### లక్ష్మీపూర్ రిజర్వాయర్ నుంచి వచ్చిన సాగునీటితో పంట వేసుకుంటా



నాకున్న నాలుగెకరాల్లో పత్తి, సోయా పంట వేసుకుంటా. గతంలో వర్షాదారంపైనే ఆధారపడేవన్ని. కానీ సాత్నాల ప్రాజెక్టు నీరు మాకు కాలువ ద్వారా వస్తుంది. నా పత్తి పంటతో పాటు రెండో పంట శనగకు సైతం సాగు నీరందుతుంది. దీంతో రెండు పంటలు పండిస్తున్న. కాలువలు మరమ్మతు చేసి చివరి ఆయకట్టు రైతుకు నీరందిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు.

**- ఈరన్న, రైతు, ఉమ్రి**

# పులి సంరక్షణ అందరి బాధ్యత

భీంపూర్, అక్టోబర్ 25 : ఆదిలాబాద్ జిల్లా భీంపూర్, తాంసి మండలాల అటవీ, పెన్‌గంగ శివారుల్లో పులి సంచారం ఉన్నందున అటవీ శాఖ సంరక్షణ చర్యలు చేపట్టిందని ఆదిలాబాద్ డీఎఫ్‌వో ప్రశాంత్ బాజీరావ్ పాటిల్ తెలిపారు. భీంపూర్ మండలం పిప్పల్‌కోటి అటవీ ప్రాంతంలో పెద్దపులి దాడిలో ఆవుదూడ మృతి చెందగా బుధవారం రాత్రి ఆ ప్రాంతం ఆయన సందర్శించారు. పులి దాడిలో పశువులు మృతి చెందితే సంబంధికులకు వారంలోగానే తగు పరిహారం ఇప్పిస్తామన్నారు. రైతులు, పశువుల కాపరులు చేన్లకు, పశువులను మేపడానికి గుంపుగా వెళ్లాలని, కర్రలాంటివి చేతిలో ఉంచుకోవాలన్నారు. పంటల సంరక్షణకు కరెంట్ తీగలు, గుళికలు వాడవద్దన్నారు. పశువులను మేతకు అడవిలోకి తీసుకురావద్దన్నారు. గ్రామాల్లోకి అనుమానిత వ్యక్తులు వస్తే తమకు, పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. పెద్దపులి, చిరుతపులులకు అపకారం తలపెట్టే పనులు చేస్తే అటవీ చట్టం ప్రకారం జైలుకు పంపుతామన్నారు. పులి సంరక్షణకు అవసరమైన ప్రాంతాల్లో సీసీ నైట్ విజన్ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు.

### కొనసాగుతున్న చర్యలు

తాంసి, అక్టోబర్ 25: భీంపూర్ మండలం పిప్పల్‌కోటి అటవీ ప్రాంతంలో గోపాల్ అనే రైతుకు చెందిన ఆవుదూడను పులి హతమార్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అటవీశాఖ అధికారులు ఆ ప్రాంతంలో పులి సంరక్షణ చర్యలు చేపట్టారు. ఆవు దూడను పులి చంపేసిన ప్రాంతం సహా ఇతర చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అలాగే ఎనిమల్ ట్రాకర్స్‌తో గాలింపు చేస్తున్నారు. భయాందోళనకు గురికావద్దని స్థానికులకు అవగాహన కల్పిస్తున్నారు.

# వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

గుడిహత్నూర్, అక్టోబరు 25 : ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండల పరిధిలో జాతీయ రహదారిపై బుధవారం వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. సంఘటన వివరాలు.. మండలంలోని సీతాగోంది–వాఘాపూర్ క్రాస్ రోడ్డు వద్ద జిల్లా కేంద్రంలోని రాంనగర్ చెందిన బుదారపు గంగాధర్(40) ద్విచక్ర వాహనంపై రోడ్డు దాటే క్రమంలో లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో గంగాధర్ మృతి చెందాడు. ప్రతి రోజూ యాక్టివాతో వాగాపూర్, తదితర గ్రామాలకు పాల ప్యాకెట్లు సరఫరా చేసేవాడు. ఈ క్రమంలో ఆ గ్రామాలకు పాల ప్యాకెట్లు తీసుకెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. మండల కేంద్రంలోని జవహర్‌నగర్ కాలనీ సమీపంలోని జాతీయ రహదారిపై మతిస్థిమితం లేని వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో మృతి చెందాడు. మృతుడి వయస్సు 35 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉంటుంది. ఒంటిపై ఎరుపురంగు టీ షర్ట్, కలర్ నైట్ ప్యాంటు ఉందని ఎస్ఐ సయ్యద్ ఇమ్రాన్ తెలిపారు. ఈ మృతుని వివరాలు తెలిసిన వారు గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 25 : ఆదిలాబాద్ రూరల్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన భీమనవేని నారాయణ(65) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ సయ్యద్ ముజాయిద్ తెలిపారు. నారాయణ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. బుధవారం సాయంత్రం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**NAME CHANGED**

★ I,DHANUSHRI SHINDE (Old name) W/o.SHINDE DATHATRI R/o.H.No. 3-53, Pardi khurd,kubeer Mandal, Nirmal Dist.I have Changed my name as SHINDE DHANASREE W/o. SHINDE DATHATRI (New Name)
NTK-316047

★ I,POREDDY LAKSHMA REDDY (Old name) R/o. Flat No. 103, Thirumala Residency, Behinde HP Petrol Bank, CCC Corner, Naspur Mandal,Mancherial Dist .I have Changed my name as LAXMAREDDY POREDDY S/o POREDDY MALLAREDDY (New Name).
NTK-316046

**DOCUMENT MISSING**

I,Asuri Padma w/o late Asuri Srinivas, H.No.1-3-165/2 , AN REDDY Colony , Nirmal District, Plot No 95 Survey No 623 Nirmal , Have lost original document No 308/2010 .while I was going to Indra nagar to AN Reddy Colony on Auto, if anyone found me Please inform me at the above address , Contact No .90142 11112

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677